# భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సమస్యలు

222. భారత ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్న ముఖ్యమైన సమస్యలు?
జ. పేదరికం, నిరుద్యోగం

223. 1995లో భారతదేశ తలసరి ఆదాయం?
జ. 340 డాలర్లు

224. ఓ దేశం అభివృద్ధి చెందినదో లేదో తెలుసుకోవడానికి ఉపయోగించే ప్రమాణాల్లో ముఖ్యమైంది?
జ. ఆ దేశ తలసరి ఆదాయం

225. తలసరి స్థూల జాతీయోత్పత్తిని తరచుగా దేనికి సూచికగా ఉపయోగిస్తున్నారు?
జ. సాపేక్ష ఆర్థికాభివృద్ధి

226. 1997లో ప్రపంచ బ్యాంకు నివేదిక 1995 నాటికి ఎన్ని డాలర్లు కంటే తక్కువ ఆదాయం ఉన్న దేశాలను నిమ్న ఆదాయ దేశాలుగా వర్గీకరించింది?
జ. 765 డాలర్లు

227. UNO ఎన్ని దేశాలను నిమ్న ఆదాయ దేశాలుగా వర్గీకరించింది?
జ. 144

228. నిమ్న ఆదాయ దేశాలకు ఉదాహరణ?
జ. భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంక, బ్రెజిల్, మెక్సికో

229. కనీస అవసరాలు అంటే ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితి?
జ. పేదరికం

230. పేదరికం ఎన్ని రకాలు, అవి?
జ. 2 సంపూర్ణ పేదరికం సాపేక్ష దారిద్ర్యం

231. కనీస భౌతిక పరిమాణాన్ని ఆధారంగా ఏ వ్యయాన్ని నిర్ణయిస్తారు?
జ. తలసరి వ్యయం

232. కనీస భౌతిక పరిమాణాన్ని వాటి ధరల్లో గుణించగా వచ్చిన మొత్తాన్ని దేనిగా కొలుస్తారు?
జ. సంపూర్ణ దారిద్ర్యం

SAKSHI

233. తలసరి వ్యయాన్ని దేనిగా నిర్ణయిస్తారు?

జ. దారిద్ర్యరేఖ

234. 5 నుంచి 10 శాతం పైవర్గ జనాభా ఆదాయ స్థాయిలను అట్టడుగు వర్గంలోని 5 నుంచి 10 శాతం వరకు జనాభా ఆదాయ స్థాయిలతో పోల్చే విధానాన్ని ఏమంటారు?

జ. సాపేక్ష దారిద్ర్యం స్థాయి

235. 2000 – 2001 లెక్కల ప్రకారం పేదరికం?

జ. 26.1 శాతం

236. ఓ వ్యక్తి రోజుకు 8 గంటలు లేదా సంవత్సరానికి ఎన్ని రోజులు పనిచేస్తే ప్రామాణిక సంవత్సరం ఉద్యోగితగా పరిగణిస్తారు?

జ. 273

237. 2012 సంవత్సరం నాటికి పేదరికాన్ని 10 శాతం తగ్గించాలని ఏ ప్రణాళికలో పొందుపరిచారు?

జ. 11వ ప్రణాళికలో

238. జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం(NREP), గ్రామీణ కార్మిక ఉపాధి కల్పనా కార్యక్రమం (RLEGP), జవహర్ గ్రామ సమృద్ధి యోజన(JGSY), స్వర్ణజయంతి గ్రామ సమృద్ధి యోజన(SGSY) లాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం?

జ. పేదరిక నిర్మూలన

239. ఏదో ఓ ఉత్పాదక కార్యక్రమంలో లాభదాయకమైన ఉపాధి పొందని వ్యక్తులూ, అప్పుడున్న వాస్తవ వేతన రేటుకు పని లభించని వాళ్లను ఏమంటారు?

జ. నిరుద్యోగులు

240. నిరుద్యోగిత ఎన్ని రకాలు, అవి?

జ. 2 స్వచ్ఛంద నిరుద్యోగం
అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం

241. అనిచ్ఛాపూర్వక, స్వచ్ఛంద నిరుద్యోగాల మధ్య భేదాన్ని మొదట గుర్తించినవారు?

జ. జాన్ మోనార్డ్ కీన్స్

242. అప్పుడున్న వేతన రేటుకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ వ్యక్తులకు పని లభించని స్థితి?

జ. అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం

SAKSHI

243. ధనవంతులు కావడం వల్లనో, విశ్రాంతి కోరుకోవడం వల్లనో, పెద్ద వేతనాలు అందించడం వలనో పనిచేయడానికి ఇష్టపడని వ్యక్తుల నిరుద్యోగం?

జ. స్వచ్ఛంద నిరుద్యోగం

244. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రధానంగా కనిపించే నిరుద్యోగం?

జ. ప్రచ్ఛన్న నిరుద్యోగం

245. ప్రచ్ఛన్న నిరుద్యోగులు ఉపాంత ఉత్పత్తి?

జ. శూన్యం

246. స్వయంచాలక పెట్టుబడి, ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల ద్వారా సార్థక డిమాండ్ పెంచడం వల్ల ఏ నిరుద్యోగాన్ని అరికట్టవచ్చు?

జ. అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం

247. అనిచ్ఛాపూర్వక నిరుద్యోగంఎన్ని రకాలు, అవి?

జ. 2 సాధారణ నిరుద్యోగిత ప్రచ్ఛన్న నిరుద్యోగిత

248. వారానికి ఎన్ని గంటల కంటే తక్కువ పనిచేసే వారిని అల్ప ఉపాధి కలిగిన వారిగా జాతీయ నమూనా సర్వే వెల్లడించింది?

జ. 14 గంటలు

249. ఓ వ్యక్తి తను, తన కుంటుంబం జీవించడానికి అవసరమైనంత ఆదాయం ఇవ్వని ఉద్యోగంలో ఉండటాన్ని ఏమంటారు?

జ. అల్ప ఉపాధి

250. లాభదాయక ఉపాధి కలిగిన వ్యక్తులు తమ పూర్తి శక్తి మేరకు పనిచేయని స్థితిని ఏమంటారు?

జ. ప్రచ్ఛన్న నిరుద్యోగం

251. ఏ ప్రణాళికలో భారతదేశం సమతౌల్య ప్రాంతీయ అభివృద్ధిని అవలంభించింది?

జ. మూడో పంచవర్ష ప్రణాళిక

252. ఆర్థికాభివృద్ధి సూచిక ఆధారంగా పంజాబు ఎన్నో స్థానంలో ఉంది?

జ. ప్రథమ స్థానం

253. ఆంధ్రప్రదేశ్‌లో ఏ సంవత్సరంలో తెలంగాణ, రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలకోసం ప్రాంతీయ ప్రణాళిక అమలు చేశారు?

జ. 1970

254. వ్యవసాయ రంగంలో సాంకేతిక పద్ధతుల్లో వచ్చిన మార్పులు ఏ పంటకు ఎక్కువగా ఉపయోగపడ్డాయి?

జ. గోధుమ పంటకు

255. పారిశ్రామికాభివృద్ధిని సూచికగా తీసుకుంటే మహారాష్ట్ర ఎన్నో స్థానంలో ఉంది?

జ. ప్రథమ స్థానం

256. ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి వివిధ సమయాల్లో అవలంబించిన చర్యలు?

జ. గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టులు, పారిశ్రామిక వాడల కార్యక్రమం

257. ద్రవ్యోల్బణం ఏ అంశాల్లో ఉంది?

జ. స్థూల ఆర్థిక అంశాలు

258. ధరల సాధారణ స్థాయిలో నిరంతర పెరుగుదల, డబ్బు విలువ పతనంతో కూడిన స్థితి?

జ. ద్రవ్యోల్బణం

259. ద్రవ్యోల్బణ పరిస్థితులు ఎన్ని రకాలు?

జ. 2

260. ద్రవ్యోల్బణం ఉన్నప్పుడు వస్తుసేవల విలువ కంటే ఏ పరిమాణం ఎక్కువ ఉంటుంది?

జ. డబ్బు పరిమాణం

261. డిమాండ్‌పుల్ ద్రవ్యోల్బణం ఏ దేశానికి వర్తిస్తుంది?

జ. భారతదేశం

262. ద్రవ్యోల్బణ పరిస్థితులు ఎన్ని రకాలు, అవి?

జ. 2 డిమాండ్ పుల్ కాస్ట్-పుష్

263. లాటిన్ అమెరికా దేశాల్లో కనిపించే ద్రవ్యోల్బణం?

జ. నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణం

264. వ్యయం పెరగడం వల్ల సాధారణ ధరల స్థాయి స్థిరంగా పెరిగినప్పుడు ఏర్పడే ద్రవ్యోల్బణం?

జ. కాస్ట్‌పుష్ ద్రవ్యోల్బణం

265. 2001-2002లో వార్షిక ద్రవ్యోల్బణం?

జ. 4.9 శాతం

266. శ్రమ, పని ద్వారా పొందిన ఆదాయాన్ని ఏమంటారు?

జ. సంపాదిత ఆదాయం

SAKSHI

267. ఆదాయ పంపిణీలో అసమానతలను తెలియజేసే వక్రరేఖ?

జ. లారెంజ్ వక్రరేఖ

268. భారతదేశంలోని వారసత్వ హక్కుల వల్ల అధికంగా ఉన్నవి?

జ. ఆదాయ అసమానతలు

269. భారతదేశంలో ఆదాయ సంపద అసమానతలు, పరపతి సౌకర్యాలు అసంతులితంగా ఉండడం వల్ల పెరిగేవి?

జ. అసమానతలు

270. ఓ వ్యక్తి పూర్తి ఆదాయానికి, పేదరికానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?

జ. లారెంజ్ వక్రరేఖ

271. ఓ దేశంలో వివిధ ఆదాయ వర్గాల వారి గురించి తెలియజేసేది?

జ. ఆదాయ వక్రరేఖ

272. భూ సంస్కరణలు సక్రమంగా అమలుచేస్తే వేటిని కొంతమేరకు తగ్గించవచ్చు?

జ. ఆదాయ అసమానతలు

## ప్రణాళికలు

273. నిర్ణీతకాల వ్యవధిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి లేదా ఆర్థిక వ్యవస్థలోని కార్యకలాపాలను నిర్దేశించిన లక్ష్యాలవైపునకు ఓ క్రమంలో నడవడాన్ని ఏమంటారు?

జ. ప్రణాళిక

274. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికల అమలు ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

జ. 1951

275. ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలం?

జ. 1951-1956

276. మొదటి పారిశ్రామిక తీర్మానం?

జ. 1948

277. ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు?

జ. 1950 మార్చి

278. ప్రణాళికలకు మూలం?

జ. సమసమాజ స్థాపన

279. ప్రథమ పంచవర్ష ప్రణాళిక దేనికి ప్రాధాన్యత ఇచ్చింది?

జ. వ్యవసాయ రంగం

280. రెండో పంచవర్ష ప్రణాళికలో దేనికి ప్రాధాన్యం ఇచ్చారు?

జ. భారీ పరిశ్రమలు

281. మూడో పంచవర్ష ప్రణాళిక?

జ. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

282. నాలుగో పంచవర్ష ప్రణాళిక?

జ. స్వయం సమృద్ధి

283. ఐదో పంచవర్ష ప్రణాళికను ఏ సంవత్సరంలో జనతా ప్రభుత్వం నిలిపివేసింది?

జ. 1978

284. అయిదో పంచవర్ష ప్రణాళిక (1974 – 79) లక్ష్యం?

జ. పేదరిక నిర్మూలన, స్వయం సంవృద్ధి సాధన

285. అయిదో పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలే ఎన్నో ప్రణాళికలో ఉద్దేశించారు?

జ. ఆరో పంచవర్ష ప్రణాళిక

286. ప్రణాళిక ప్రారంభ కాలం నుంచి ఇప్పటివరకు ఏ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు?

జ. వ్యవసాయ రంగం

287. ప్రణాళిక సంఘం చైర్మన్ ?

జ. ప్రధానమంత్రి

288. 1990–91, 1991–92ల్లో అమలైన ప్రణాళికలు?

జ. వార్షిక ప్రణాళికలు

289. ఆరో పంచవర్ష ప్రణాళికను ఎన్నిసార్లు ప్రవేశపెట్టారు?

జ. 2 1978–83 1980–85

289. ప్రణాళిక సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ. 1950, మార్చి 15

290. ప్రస్తుత ప్రణాళిక సంఘ అధ్యక్షుడు?

జ. మన్మోహన్ సింగ్

291. జాతీయ అభివృద్ధి మండలిని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ. 1952

292. కేంద్ర ప్రభుత్వానికి సలహా సంస్థ?

జ. ప్రణాళిక సంఘం

293. ప్రణాళిక సంఘం అనేది?

జ. రాజ్యాంగేతర, శాసనేతర సంస్థ

294. ప్రస్తుత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు?

జ. డా. మాంటేగ్ సింగ్ అహ్లూవాలియా

295. భారత ప్రభుత్వం 1951 నుంచి 2007 వరకు ఎన్ని పంచవర్ష ప్రణాళికల అమలు పూర్తి చేసింది?

జ. 10

296. ఆరో పంచవర్ష ప్రణాళిక లక్ష్యం?

జ. లాభదాయక ఉపాధి విస్తరణ అవకాశాలు, తద్వారా పేదరిక నిర్మూలన

297. ఏడో ప్రణాళిక(1985 – 90) లక్ష్యం?

జ. ఆహారం, ఉత్పత్తి ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచడం

298. ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక(1992 – 1997) లక్ష్యం?

జ. మానవ వనరుల అభివృద్ధి

299. తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక(1997–2002) లక్ష్యం?

జ. సమానత్వం, సాంఘిక న్యాయంతో కూడిన ఆర్థిక వృద్ధి

300. తలసరి ఆదాయం మొదటి ప్రణాళికలో రూ. 3657 ఉండగా పదో ప్రణాళిక చివరికి ఎంతకు పెరిగింది?

జ. 11,799 రూపాయలు

301. స్థూల దేశీల పొదుపు 1950–51లో 8.9 శాతం ఉండగా పదో ప్రణాళిక చివరకు ఎంత శాతానికి పెరిగింది?

జ. 29.6 శాతం

302. పదో ప్రణాళిక(2002–2007) లక్ష్యం?

జ. సమానత్వం, సాంఘిక న్యాయం, జన నాణ్యత పెంచడం

303. పదకొండవ ప్రణాళిక(2007–2012) లక్ష్యం?

జ. సత్వర వృద్ధి, సమ్మిళిత వృద్ధి

304. భారత్‌లో పెరుగుతున్న జనాభాను నియంత్రించడానికి, మొదటిసారిగా ఏ ప్రణాళికలో కుటుంబ నియంత్రణ పథకాన్ని అమల్లోకి తెచ్చారు?

జ. ఆరో ప్రణాళిక

305. 19 జూలై 1969న ఇందిరా గాంధీ ప్రభుత్వం 14 వాణిజ్య బ్యాంకులను ఏ ప్రణాళికలో జాతీయం చేసింది?

జ. నాలుగో ప్రణాళిక

306. పారిశ్రామిక వృద్ధి 1951–55 నాటికి 5.7 శాతం నుంచి 10వ ప్రణాళిక పూర్తి నాటికి ఎంత శాతం చేరుకుంది?

జ. 8.3 శాతం

307. ఏ మార్గాల్లో భారత ఆర్థిక ప్రణాళికలు కొనసాగుతున్నాయి?

జ. ప్రజాస్వామ్యం, సమానత్వం

308. ఏ వర్గాలకు అభివృద్ధి ప్రయోజనాలు ఎక్కువగా అందాలన్నది ప్రణాళిక ఆశయం?

జ. సమాజంలో తక్కువ స్థాయి వర్గాలకు, శోషిత(డిప్రెస్డ్) వర్గాలకు

309. ఉపాధి అవకాశాల వికాసం, విస్తరణలు, ఆదాయ, సంపదల అసమానతలు తగ్గించి పంపిణీ న్యాయం చేకూర్చడం, జీవన ప్రమాణాన్ని పెంచడం వంటివి ప్రణాళిక?

జ. సాధారణ లక్ష్యాలు

310. 2012 నాటికి పేదరికాన్ని 15 శాతం తగ్గించడం, 7 కోట్ల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పించడం, 2009 నాటికి అందరికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం, సర్వశిక్షాభియాన్ పథకం కింద 100 శాతం బాలబాలికల నమోదు లాంటి అంశాలు ఏ ప్రణాళికలో లక్ష్యాలు?

జ. 11వ ప్రణాళిక

311. ప్రణాళికలు అమలై ఐదు దశాబ్దాలు దాటినా దేశంలో ఏ సమస్యలు ఉన్నాయి?

జ. పేదరికం, నిరుద్యోగిత

312. ఆదాయ పంపిణీలో ఇంతవరకు దేనిని సాధించలేకపోయాం?

జ. సమానత్వం

313. నల్లధనం, లంచగొండితనాలను అదుపులోకి తేలేకపోవడం, అందరికి ఆరోగ్యం ఇంకా సాధించలేకపోవడం, భూ సంస్కరణ అమలు అసంపూర్తిగా మిగలడం, ఆదాయ పంపిణీ సమానత్వం సాధించలేకపోవడం లాంటి అంశాలు వేటి అపజయాలుగా చెప్పొచ్చు?

జ. ప్రణాళికలు